# ఓటీటీలోకి 'పుష్ప 2'



గతేడాది డిసెంబర్ 05న థియేటర్లలో విడుదలైన 'పుష్ప 2' సినిమా ఇండియన్ సినిమా ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసేసింది. మొదటి రోజు నుంచే బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకున్న ఈ మూవీ ఇప్పటివరకు రూ. 1890 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. తద్వారా దంగల్ తర్వాత అత్యధిక కలెక్షన్లు రాబట్టిన భారతీయ సినిమాగా రికార్డుల కెక్కింది. ఇటీవలే రిలీజ్ చేసిన పుష్ప 2 రీలోడెడ్ వెర్షన్ కు కూడా ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. కొత్త సీన్లను చూడడానికే ఆడియెన్స్ థియేటర్లకు పరుగులు తీస్తున్నారు. దీంతో చాలా చోట్ల ఇప్పటికీ పుష్ప 2 థియేటర్లు ప్రేక్షకులతో కళకళలాడుతున్నాయి. ఇదిలా ఉంటే పుష్ప 2 సినిమా థియేటర్లలో రిలీజై దాదాపు రెండు నెలలు కావస్తోంది. దీంతో ఈ బ్లాక్ బస్టర్ మూవీని ఎప్పుడెప్పుడు ఓటీటీలో చూద్దామా? అని చాలామంది వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు. ఇప్పుడీ నిరీక్షణకు తెర పడనుంది. మరో మూడు రోజుల్లో అల్లు అర్జున్ సినిమా ఓటీటీలోకి రానుంది. పుష్ప 2 సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. థియేటర్లలో విడుదల అయిన 56 రోజుల తర్వాతే డిజిటల్ స్ట్రీమింగ్ అవుతుందని ఇదివరకే ప్రకటించారు. ఇందుకు తగ్గట్టుగానే 'పుష్ప2: ది రూల్' ఓటీటీ విడుదలకు సిద్ధమైంది. అభిమానులను సర్‌ప్రైజ్ చేస్తూ రీలోడెడ్ వెర్షన్‌ను డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు వచ్చేస్తుంది. జనవరి 30 నుంచి నెట్‌ఫ్లిక్స్ లో పుష్ప 2 స్ట్రీమింగ్ కు రానుంది. ఈ మేరకు పుష్ప 2 రీలోడెడ్ వర్షన్ గురువారం రిలీజ్ కానున్నట్లు నెట్ ఫ్లిక్స్ యాప్‌లో చూపిస్తోంది. కాగా డిసెంబరు 5న 3 గంటలా 20 నిమిషాల నిడివితో విడుదలైన 'పుష్ప2'కు అదనంగా మరో 20 నిమిషాల సన్నివేశాలను జత చేశారు. దీంతో సినిమా నిడివి దాదాపు 3 గంటల 40 నిమిషాలకు పెరిగింది. ఇప్పుడు ఓటీటీ వెర్షన్‌ను కూడా ఇదే రన్ టైమ్ తో స్ట్రీమింగ్ చేయనున్నారు. తెలుగు తో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లోనూ పుష్ప 2 స్ట్రీమింగ్ కానుంది.

# పెళ్లి తరువాత కూడా గ్లామర్‌తో రెచ్చగొడుతున్న శోభిత





అక్కినేని నాగచైతన్య సమంత డివోర్స్ తర్వాత, శోభితా దూళిపాళ్ల తెరపైకి వచ్చింది. వీరి విడాకుల అనంతరం ఈ బ్యూటీ పేరు సోషల్ మీడియాలో ఎప్పుడూ వైరల్ అవుతూనే వచ్చింది. చైతూ, శోభితా ప్రేమలో ఉన్నారంటూ అనేక వార్తలు వచ్చాయి. ఇక వీటన్నింటి మధ్య ఆ వార్తలనే నిజం చేస్తూ నాగచైతన్య, శోభితను రెండో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే అక్కినేని కోడలిగా మారిన తర్వాత శోభిత అందం విషయంలో చాలా కేర్ తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. అంతే కాకుండా తన గ్లామర్ ఫొటోలతో నెట్టింట్లో తెగ రచ్చ చేస్తోంది. దీంతో ఏంటీ శోభితా సమంతను బీట్ చేయాలని చూస్తుందా ఏంటీ... నాగచైతన్యకు భార్య అయిన తర్వాత గ్లామర్ తో అందాల ట్రీట్ ఇస్తుంది అంటున్నారు కొందరు. మరికొందరేమో, సమంత గ్లామర్ ఫొటోలు షేర్ చేస్తే తప్పు పట్టారు, మరి ఇప్పుడు శోభితా చేసేది కరెక్ట్‌నే అక్కినేని కోడలు అయిన తర్వాత హద్దులు దాటి మరి గ్లామర్ అరాచకం సృష్టిస్తుంది. ఇదేంటి అంటూ ప్రశ్నిస్తున్నారు.

# వారి ప్రవర్తన బాగాలేదు : మంచులక్ష్మి



టాలీవుడ్ ప్రముఖ నటి మంచు లక్ష్మి ఇండిగో విమానాయాన సంస్థ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇండిగో సిబ్బంది చాలా దురుసుగా ప్రవర్తించారని మండిపడింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా వరుసగా పోస్టులు పెట్టిందామె. అంతే కాదు తన పోస్టులకు ఇండిగో సంస్థను కూడా ట్యాగ్ చేసింది.' నా లగేజ్ బ్యాగేజ్‌ను పక్కకు తోసేశారు. కనీసం నేను నా బ్యాగ్ ఓపెన్ చేసేందుకు కూడా పర్మిషన్ ఇవ్వలేదు. వాళ్లు చెప్పింది వినకపోతే నా బ్యాగును గోవాలోనే వదిలేస్తామన్నారు. ఇది చాలా దారుణం. ఇండిగో సిబ్బంది చాలా దురుసుగా ప్రవర్తించారు. ఇంకా పచ్చి నిజం మాట్లాడుకోవాలం టేవేధిం చారు. చివరకు నా లగేజీకి సెక్యూరిటీ ట్యాగ్ కూడా వేయలేదు. ఒకవేళ అందులో ఏదైనా వస్తువు మిస్ అయితే సంస్థ బాధ్యత తీసుకుంటుందా ఇంత నిర్లక్ష్యంగా ఎయిర్‌లైన్స్‌ను ఎలా నడపగలు గుతున్నారు అని వరుస ట్వీట్స్ చేసింది మంచు లక్ష్మి. అంతేకాదు తన బ్యాగుకు కనీసం లాక్ వేయలేదు, ట్యాగ్ కూడా వేయలేదని వీడియోలు సైతం అందులో షేర్ చేసింది. ప్రస్తుతం మంచు లక్ష్మి షేర్ చేసిన పోస్టులు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవు తున్నాయి. మరి వీటిపై ఇండిగో విమానయాన సంస్థ ఎలా స్పందిస్తుందో చూడాలి.


# అందంతో కట్టిపడేస్తున్న ఈషారెబ్బ





నెట్టింట్లో ఎప్పుడూ తన గ్లామర్ ఫొటోలతో రచ్చ చేసే ముద్దుగుమ్మల్లో ముందు వరసలో ఉంటుంది బ్యూటీ ఈషా రెబ్బ. ఈ బ్యూటీ అంతక ముందు తర్వాత అనే సినిమాతో తెలుగ చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టింది. అయితే ఈ బ్యూటీకి అవకాశాలు మాత్రం తక్కువే అని చెప్పాలి. అందం, అభినయం ఎంత ఉన్నా, అవకాశాల్లో మాత్రం చివరి ప్లేస్‌లో ఉంటుంది. ఈ అందాల తార. ఎప్పుడూ మంచి అవకాశాల కోసం పోరాటం చేస్తూనే ఉంటుంది. ఇక ఈ బ్యూటీ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన గ్లామర్‌తో కుర్రకారుకు పిచ్చెక్కిస్తుంటుంది. తాజాగా ఈముద్దుగుమ్మ ఇన్ స్టాగ్రామ్‌లో చీరకట్టులో ఉన్న ఫొటోలను షేర్ చేసింది. ఇందులో ఈషా స్లీవ్ లెస్ జాకెట్ ధరించి, చీరలో చాలా అందంగా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి.

# ట్రైలర్ రిలీజ్‌కు తండేల్ రెడీ



టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య -సాయిపల్లవి కాంబోలో వస్తోన్న రొమాంటిక్ డ్రామా ప్రాజెక్ట్ తండేల్. చందూ మొండేటి డైరెక్ట్ చేస్తోన్న ఈ మూవీ ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక్కొక్క పాటలను విడుదల చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. ఇక మూవీ లవర్స్, అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తండేల్ ట్రైలర్ అప్‌డేట్ అందించారు మేకర్స్. తండేల్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను వైజాగ్ శ్రీరామ పిక్చర్ ప్యాలెస్ (రామ టాకీస్ రోడ్) వద్ద నిర్వహించనున్నారు. జనవరి 28 సాయంత్రం 5 గంటల నుంచి ఈవెంట్ ఉండబోతుందని తెలియజేశారు మేకర్స్. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న తండేల్ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# కన్నప్పలో ప్రభాస్ కీలక పాత్ర



ప్రభాస్‌ని స్క్రీన్‌పై ఎన్ని అవతారాల్లో చూసిన చాలు అనిపించడం లేదు. అందుకేనేమో రెబల్ ఫ్యాన్స్ 'కన్నప్ప'లో ప్రభాస్ లుక్ కోసం చాలా ఎగ్జైట్ అవుతున్నారు. ఈ బజ్ ని దృష్టిలో పెట్టుకొనే మంచు విష్ణు మెగా ప్లాన్ వేశాడు. ఇప్పటి వరకు సినిమాలోని కీలక పాత్రల లుక్స్ అని రిలీజ్ చేసిన విష్ణు.. ప్రభాస్ లుక్ మాత్రం కాస్త ఆలస్యం చేశాడు. గత సోమవారం శివుడి పాత్రలో అక్షయ్ లుక్ రిలీజ్ చేయగా, కేవలం ప్రభాస్ లుక్ మాత్రమే బాకీ ఉంది. మరోవైపు ఈ సినిమా రిలీజ్ ఏప్రిల్ మాసంలో ఉంది. ఈ నేపథ్యంలోనే ప్రభాస్ లుక్ ని మహాశివరాత్రికి రిలీజ్ చేస్తారేమో అంతా భావించారు. కానీ విష్ణు సూపర్ ట్విస్ట్ ఇచ్చాడు. ఈ సినిమా టీజర్ రిలీజ్ అయినప్పుడు ప్రభాస్ ఫ్యాన్స్ కాస్త నిరాశ చెందారు. ఎందుకంటే అందరి పాత్రలు ఎంతో కొంత కనిపించిన ప్రభాస్ నామాల దర్శనంతోనే ఫ్యాన్స్ కి సరిపెట్టేశాడు విష్ణు. విష్ణుకు కావాల్సింది కూడా అదే. ఎందుకంటే దీంతో ప్రభాస్ ని చూడటానికి అందరిలో స్పెషల్ బజ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే విష్ణు తన సోమవారాల సెంటి మెంట్ తో వచ్చే సోమవారం(ఫిబ్రవరి 3)న ప్రభాస్ పోస్టర్ రిలీజ్ చేస్తామని ప్రకటించాడు. ప్రస్తుతానికి ఒక హాఫ్ పోస్టర్ ని రిలీజ్ చేశాడు. చాలామంది ఎక్స్‌పెక్ట్ చేసిన దానికంటే ప్రభాస్ విభిన్నంగా కనిపించడంతో ప్రశంసలు వినిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా ఇప్పటికే ఇంటర్నెట్ లో ప్రభాస్ లుక్ లీక్ అయ్యింది. దీన్ని విష్ణు ఎలా కవర్ చేస్తాడో తెలియాలి అంటే ఫిబ్రవరి 3 వరకు వెయిట్ చేయాల్సిందే.